కరాటే పోటీలో 4 బంగారు, మూడు రజత పథకాలు

విశాలాంధ్ర - దేవరపల్లి: నేపాల్‌లో పోక్రా సిటీలో ఈనెల 21 నుండి 26వ తేదీ వరకు జరిగిన ఇండోనేపాల్ ఇంటర్నేషనల్ కరాటే పోటీలలో దేవరపల్లి విద్యార్థులు 4 బంగారు పతకాలు మూడు రజత పథకాలు సాధించారు. గురువారం దేవరపల్లిలో జరిగిన ఒక సమావేశంలో కోచ్ జక్కం చెట్టి శ్రీనివాస్ వివరాలు తెలిపారు. ఈ పోటీలలో దేవరపల్లికి చెందిన బంగారు పథకం ఎస్ కిరణ్ కుమార్ బంగారు పతకం సాధించినట్టు తెలిపారు. ఇదేవిధంగా ఎస్ గెలీలియో నిశిత పథకం జి కార్తీక్ రజత పథకం, ఎస్ రేష్మ శ్రీ రచయిత పథకం సాధించినట్లు జక్కం చెట్టి శ్రీనివాస్ వీరికి కరాటే కోచ్ రిఫర్ భీమ్లా పథకాలు అందజేసినట్లు తెలిపారు. కరాటే పోటీలలో బంగారు పతకాలు రజిత పథకాలు సాధించిన వారికి పలువురు అభినందనలు తెలియజేశారు

సీహెచ్‌ఓ అప్పారావుకు ఘన సన్మానం

విశాలాంధ్ర-దేవరపల్లి: వైద్య శాఖలో 35 సంవత్సరాల పాటు సేవలందించి పదవి విరమణ చేస్తున్న దేవరపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ గా పని చేస్తున్న ఎంతః అప్పారావుకు దేవరపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆవరణలో సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పదవీ విరమణ ఏ ఉద్యోగైన తప్పదని ఉద్యోగంలో చేసిన సేవలు స్థిరస్థాయిగా నిలుస్తాయని దేవరపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రవైద్యులు డాక్టర్ సాంబశివరావు సంజీవ్ కుమార హెచ్ ఈ రామారావు పలువురు అధికారులు అన్నారు. పదవి విరమణ చేస్తున్న అప్పారావు మాట్లాడుతూ వైద్య శాఖలో 35 సంవత్సరాలుగా పనిచేసే అధికారుల మనలను పొందానని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈ రామారావు హెల్త్ సూపర్వైజర్ ఎంఎల్‌హెచ్‌పీ , ఆశాలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

ఎమ్మెల్యే సత్తి హనుమంతునికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - అనపర్తి : హనుమాన్ జయంతిని పురస్కరించుకొని వైసీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతులు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక టాక్సీ స్టాండ్ దగ్గర, బాపనమ్మ ఆలయ ప్రాంతంలో,అనపర్తి సావారం, రామవరం, కుతుకులూరులో గల ఆంజనేయస్వామి ఆలయాలను ఎమ్మెల్యే సత్తి దంపతులు సందర్శించి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

ఆంజనేయస్వామిని దర్శించుకున్న నల్లమిల్లి

విశాలాంధ్ర - అనపర్తి : హనుమాన్ జయంతి సందర్భంగా శనివారం పలు ఆంజనేయ స్వామి ఆలయాల్లో ఎన్డీఏ కూటమి బిజెపి అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక అభయాంజనేయ స్వామి,తొస్సిపూడి, రామవరం, మహేంద్రవాడలో ఆంజనేయ స్వామిని నల్లమిల్లి దర్శించుకున్నారు.కూటమి నేతలు ఆయన వెంట ఉన్నారు.

సుబ్బారావు బహుముఖ ప్రజ్ఞాశాలి

విశాలాంధ్ర - కొత్తపేట : డాక్టర్ పులుసు వీర వెంకట సత్య సుబ్బారావు మరిన్ని అవార్డులు సాధించాలని టిడిపి, జనసేన, బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి బండారు సత్యానంద రావు ఆకాంక్షించారు. గత నెల 25వ తేదీన అమెరికాకు చెందిన గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ (జీహెచ్‌పీయూ) గౌరవ డాక్టరేట్, భారత కళారత్న అవార్డులును చెన్నైలో అందుకున్న సంగతి తెలిసిందే. ఆ మేరకు సుబ్బారావును సత్యానందరావు శనివారం దుస్సాలువా, పూలబొక్కేతో గౌరవించారు. కవిగా, రచయితగా, పౌరాణిక, సాంఘిక నటుడిగా, అధ్యాపకుడిగా, పాత్రికేయుడిగా సుబ్బారావు బహుముఖ ప్రజ్ఞాశాలి అని కొనియాడారు. వచ్చే మా ప్రభుత్వంలో కళాకారులకు గుర్తింపునిచ్చి గౌరవించుకుంటామని సత్యానందరావు భరోసా ఇచ్చారు. కొత్తపేట బండారు బులిసత్యం, చంద్రావతి, కాపు కళ్యాణ మండపం జరుగిన కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలూరు సత్యానందం, టిడిపి నాయకులు శెట్టి శ్రీని వాసరావు, సూర్యనారాయణమూర్తి, జక్కంశెట్టి చంటి, రాయుడు శ్రీను పాల్గొన్నారు.

నిరంతర ప్రజా సేవకుడు దౌవులూరి

ఘనంగా కార్యదర్శి దౌవులూరి రమణ పదవీ విరమణ సత్కారం

విశాలాంధ్ర - కాకినాడ : నిరంతర ప్రజా సేవకుడు కాకినాడ రమణయ్యపేట గ్రామ పంచాయతీ కార్యదర్శిగా నేడు పదవి విరమణ చేయుచున్న గ్రేడ్‌వన్ అధికారి దౌవులూరి వెంకటరమణ అని మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, ముక్కు సూటి నిజాయితీ మా రమణ సొంతం నా చిన్న నాటి మిత్రుడు రమణ అని గోపిశెట్టి వీర వెంకట సత్యనారాయణ అనే బాబ్జిలు రమణ దంపతులను ఘనంగా సత్కరించి కొనియాడారు. రమణయ్యపేట పంచా యతీ కార్యదర్శిగా దవులూరి వెంకటరమణ పదవి విరమణ సన్మాన కార్యక్రమం స్థానిక సర్పవరం జంక్షన్ ఫంక్షన్ హాల్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజా ప్రెస్ క్లబ్ ఆఫ్ కోకనాడ గౌరవ సలహాదారులు వివిఎస్ ప్రకాశరావు, అధ్యక్షులు బిందాన సురేష్ ఆధ్వర్యంలో రమణ వారి సతీమణి విజయ లక్ష్మి దంపతులను ఘనంగా సత్కరించి పుష్పగుచ్చం అందజేశారు. ఈ కార్యక్రమం లో రూరల్ పంచాయతీ కార్యదర్శులు, ఎండిఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

శాంతిభద్రతలకు పోలీస్ మాక్ డ్రిల్

విశాలాంధ్ర - ఆలమూరు : ఎన్నికల ఫలితాలు వెలువడిన రోజు, ఆ తరువాత రోజు అల్లర్లకు పాల్పడినా, ప్రోత్సాహించినా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై శ్రీను నాయక్ హెచ్చరించారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా సాగేలా ప్రజలు సహకరించాలని కోరారు. ఆయన ఆధ్వర్యంలో మండల కేంద్రమైన ఆలమూరు శివారు కొత్తూరు సెంటర్లో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జూన్ 4న నిర్వహించనున్న ఓట్ల లెక్కింపు నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా శనివారం పోలీస్ సిబ్బంది మాబ్ ఆపరేషన్-మాక్‌డ్రిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ శాంతిభద్రతల సమస్య ఉత్పన్నమైనప్పుడు అల్లరి మూకలను ఏవిధంగా అదుపు చేస్తూ చెదరగొట్టాలో భద్రతాదళాలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సరైన నిర్వహణతో ఓట్ల లెక్కింపునకు సన్నద్ధం కావాలి

జిల్లా ఎన్నికల అధికారి నివాస్

విశాలాంధ్ర - కాకినాడ : సరైన నిర్వహణతో ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జె నివాస్ అధికారులకు సూచించారు. శనివారం కాకినాడ రూరల్ ఏపీఎస్పీ, రాయుడుపాలెం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో కౌంటింగ్ సూపర్వైజర్లకు నిర్వహించిన రెండో దశ శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జె నివాస్, జాయింట్ కలెక్టర్, పిఠాపురం రిటర్నింగ్ అధికారి ఎస్ రామ్ సుందర్ రెడ్డితో కలిసి పరిశీలించారు. కంట్రోల్ యూనిట్ డిస్ ప్లే సరిగా కనిపించని సందర్భంలో, పోస్టల్ బ్యాలెట్, సర్వీస్ ఓట్లు, ఈవీఎంల లెక్కింపు ప్రక్రియలో ప్రత్యేక పరిస్థితులు నెలకొన్న సందర్భాల్లో అనుసరించాల్సిన విధానం, ఈసీఐ మార్గదర్శకాలపై అవగాహన, అభ్యర్థులు, ఏజెంట్లతో వ్యవహరించాల్సిన తీరు వంటి అంశాలపై సిబ్బంది అవగాహనను ఈ సందర్భంగా ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జె నివాస్ మాట్లాడుతూ జిల్లాలో జూన్ 4న ఓట్ల లెక్కింపు ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేసేందుకు రిటర్నింగ్ అధికారులకు, కౌంటింగ్ సూపర్వైజర్లకు, మైక్రో అబ్జర్వర్లుకు విస్తృత శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ రెండో దశ శిక్షణ కార్యక్రమం ద్వారా కౌంటింగ్ సూపర్వైజర్లను ఏడు విభాగాలుగా విభజించి, విడివిడిగా ఆర్వోలతో అవగాహన కల్పించినట్లు ఆయన తెలిపారు. జూన్ 3న నిర్వహించే ర్యాండమైజేషన్ ప్రక్రియతో కౌంటింగ్ సిబ్బందిని ఆయా నియోజకవర్గాలకు కేటాయిస్తామ న్నారు. సరైన నిర్వహణతో ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు అధికారులు పూర్తి స్థాయిలో సన్నద్ధం కావాలని ఆయన స్పష్టం చేశారు. ఏదైనా ప్రత్యేక పరిస్థితులు నెలకొన్నప్పుడు ఎటువంటి గందరగోళానికి, తొందరపాటుకు గురికాకుండా ఏజెంట్లకు ఎన్నికల మార్గదర్శకాలు, నియమనిబంధనలు సామరస్యంగా తెలియపరచాలన్నారు. సూపర్వైజర్లు ప్రతి దశలోను అప్రమత్తంగా వ్యవహరిస్తూ ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. శిక్షణ కార్యక్రమంలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో రిటర్నింగ్ అధికారులు ఇతర ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద నిరంతర నిఘా

ఆర్వో జే వెంకటరావు

విశాలాంధ్ర - కాకినాడ : ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద పటిష్టవంతమైన నిఘా ఏర్పాటు చేశామని కాకినాడ సిటీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జే వెంకటరావు తెలిపారు. శనివారం ఆయన జేఎన్టీ యూకే ఆవరణలోని స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలించారు. అక్కడి భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. విధి నిర్వహణలో ఉన్న సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆర్వో జే వెంకటరావు మాట్లాడుతూ కేంద్ర బల గాలు, రాష్ట్ర పోలీసులతో స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద మూడంచెల భద్రత ఏర్పా టు చేశామన్నారు. మరోవైపు సీసీ కెమెరా నిఘా కూడా కొనసాగు తుందన్నారు. ఎప్పటికప్పుడు భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నామని ఆర్వో చెప్పారు. అనంతరం కౌంటింగ్ కేంద్రాన్ని కూడా సందర్శించారు. జూన్ 4వ తేదీన జరగనున్న కౌంటింగ్‌కు సంబంధించి చేపట్టాల్సిన ఏర్పాట్లపై అక్కడి సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ఆయన వెంట పలువురు ఎన్నికల అధికారులు, సిబ్బంది ఉన్నారు.

ఆర్‌డీగా నాగనరసింహారావు బాధ్యతల స్వీకారం

విశాలాంధ్ర - కాకినాడ : పుర పరిపాలనాశాఖ ప్రాంతీయ సంచాలకునిగా కాకినాడ నగరపాలక సంస్థ అదనపు కమిష నర్, రాష్ట్ర మున్సిపల్ కమిషనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సిహెచ్ నాగ నరసింహారావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుత ఆర్డీ ఎన్‌వివి సత్యనారాయణ పదవీ విరమణ చేయడంతో ఆయన స్థానంలో నాగ నరసింహారావును పూర్తి అదనపు బాధ్యతలతో ఆర్డీగా నియమించారు. ప్రభు త్వం నుంచి ఉత్తర్వులు అందుకున్న ఆయన శనివారం రాజమహేంద్ర వరంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురపాలక సేవలను ప్రజలకు మరింత చేరువ చేసి మెరుగైన సేవలు అందేందుకు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా రీజనల్ డైరెక్టర్ నాగ నరసింహారావును ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ కమిషనర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి బాలస్వామి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎం ఏసు బాబు, ఆర్‌డి కార్యాలయ అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు.

ఉపాధ్యాయులతో డీఈఓ సమీక్ష

విశాలాంధ్ర - కరప : కరప మండల పరిషత్ చంద్రన్న సమావేశ కార్యాలయంలో శనివారం డీఈఓ పిల్లి రమేష్ అధ్యక్షతన కరప , పెదపూడి మండలాలు ఎస్‌జీటి ఉపాధ్యాయులుతో సమీక్షా సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా డిఇఓ రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు యొక్క ఎన్రోల్మెంట్ పెంచాలని ఉపాధ్యాయులు ప్రతీ విద్యార్థి ఇంటికి వెళ్ళి పేరెంట్స్‌ను కలవాలన్నారు. అకాడమిక్ స్టాండర్డ్స్‌పై సమీక్ష చేశారు. డివైఇఓ కే వెంకటేశ్వరరావు, ఎంఇఓ కేబి కృష్ణవేణి, ఎంఇఓ పి సత్యనారాయణ, పెదపూడి ఎంఇఓ సీవివి సత్యనారాయణ పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

- ఎస్సై ఎస్ శ్రీనివాసు

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండల కేంద్రంలోని పోలీసు వారి హెచ్చరిక సెక్షన్ 144, పోలీసు యాక్ట్ 32 , ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున శనివారం రోజున వచ్చే ఎగ్జిట్ పోల్స్‌ను ఆధారంగా చేసుకుని ఆత్రేయపురం మండలంలోని గ్రామాలలో ఎవరైనా బాణసంచా కాల్చడం గానీ, మోటార్ సైకిల్స్ యొక్క సైలెన్సర్స్ తీసివేసి ఊరేగింపుగా తిరగడం గానీ, ట్రిపుల్ రైడింగ్, నెంబర్ ప్లేట్లు లేని మోటార్ సైకిల్స్‌తో తిరగడం గానీ, ముఖ్యమైన కూడలల్లో గుంపులు గుంపులుగా ఏర్పడి ఉండటం గానీ, ఏదైనా పార్టీలకు సంబంధించిన జండాలు పట్టుకుని ఊరేగింపుగా తిరగ కూడదని, అలా చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తెలిపారు.

గెలుపు, ఓటములు సహజం

- అవేశాలతో బంగారు భవిష్యత్ పాడు చేసుకోవద్దు

- రాష్ట్ర సెబ్ ఐజి, ప్రత్యేక అధికారి -ఎం రవి ప్రకాష్

విశాలాంధ్ర - అమలాపురం: ప్రతి ఎన్నికల్లో గెలుపు, ఓటములు సహజం. అనసరంగా కార్యకర్తలు, ప్రజలు అవేశాలకు లోనయితే ఫలితం వారి కుటుంబాలపై ప్రభావం చూపుతుందని రాష్ట్ర సెబ్ ఐజి, ప్రత్యేక అధికారి ఎం రవి ప్రకాష్ అన్నారు. అనవసరంగా అల్లర్లుకు పాల్పడి కేసుల్లో ఇరుక్కోవద్దని ఆయన హెచ్చరించారు. అమలాపురంలో ఆయన ఎస్పీ ఛాంబర్‌లో శనివారం సాయంత్రం పాత్రికేయులతో మాట్లాడారు. కౌంటింగ్ పై ఏలూరు రేంజ్ పరిధిలోని అందరి ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి తగు సూచనలు చేశానన్నారు.

నాలుగు అంచెల భద్రతతో : కౌంటింగ్ కేంద్రం వద్ద పహార ఏర్పాటు చేశామన్నారు. కోనసీమ అల్లర్లలో మొదటి స్థానం ఉండటంతో మరింత పటిష్ట చర్యలు తీసుకున్నామని రవి ప్రకాష్ అన్నారు. అనపర్తి, పిఠాపురం, దెందులూరు పెనములూరు, మచిలీపట్నం తదితర నియోజకవర్గాల్లో అధిక బందో బస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు.

క్విక్ రియాక్షన్ టీమ్స్ ఏర్పాటు : ఏదయినా సంఘటన జరిగితే 5 నుంచి 10 నిమిషాల్లో క్విక్ రియాక్షన్ టీమ్స్ ఆ ప్రాంతానికి పోలీస్ చేరుకుని కఠిన చర్యలు తీసుకుంటారన్నారు. ఆ టీమ్స్ పూర్తిగా ఎస్ఐ, సీఐలు పర్యవేక్షణలో ఉంటాయన్నారు. 144, 30 అమల్లో వున్నాయని అన్నారు. కౌంటింగ్ అనంతరం ఊరేగింపులకు అనుమతిలేదన్నారు. ఈ ఎన్నికల్లో పోలీసులు అద్భు తంగా పనిచేశారని ఐజి కొనియాడారు. ప్రజా తీర్పు బ్యాలెట్ బాక్స్‌ల్లో సిద్ధంగా ఉందన్నారు. ఈసమావేశంలో జిల్లా ఎస్పీ ఎస్ శ్రీధర్ పాల్గొన్నారు.

ఓట్ల లెక్కింపునకు 2వ ర్యాండమైజేషన్ పూర్తి

- నియోజక వర్గాల వారీగా సిబ్బంది కేటాయింపు

- జిల్లా ఎన్నికల అధికారి మాధవీలత

విశాలాంధ్ర - తూర్పు గోదావరి : జూన్4వ తేదీన సార్వత్రిక ఎన్నికల్లో పోలైన ఓట్లు లెక్కింపు కోసం కౌంటింగ్ సిబ్బం దిని నియోజక వర్గాల వారీగా కేటాయింపులు చెయ్యడం జరిగిం దనీ కలెక్టర్ జిల్లా ఎన్నికల అధి కారి డా కెమాధవీలత పేర్కొన్నారు. శనివారం సాయంత్రం కలెక్టర్ ఛాంబర్ లో ఎన్నికల కౌంటింగ్ పరిశీలకుల బీజై కుమార్ కందయాత్ రాయ్, టాన్ సింగ్ జి. మోమిన్ సమక్షంలో ర్యాండమైజేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీ లత మాట్లాడుతూ, పూర్తి పారదర్శకంగా కౌంటింగ్ ప్రక్రియని నిర్వహించేందుకు సాంకేతిక పరమైన విధానంలో కౌంటింగ్ సిబ్బందిని ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. రెండో ర్యాండమైజేషన్ లో భాగంగా కౌంటింగ్ నిర్వహించే క్రమంలో తొలి ర్యాండమైజేషన్ లో గుర్తించిన సిబ్బందిని నియోజక వర్గాల వారీగా కేటాయింపులు చెయ్యడం జరిగిందనీ తెలిపారు. ఎన్నికల కౌంటింగ్ కోసం కేంద్ర ఎన్నికల కమిషన్ జిల్లాకు నలుగురు ఎన్నికల కౌంటింగ్ పరిశీలన కోసం నలుగురు పరిశీలకులను నియమించడం జరిగిందన్నారు. కే. బాల సుబ్రహ్మణ్యం, కమల్ కాంత్ సరోఛ, బీజై కుమార్ కందయాత్ రాయ్, టాన్ సింగ్ జి. మోమిన్‌లు జూన్ 4న జరిగే కౌంటింగ్ ప్రక్రియని వారి సమక్షంలో నిర్వహిస్తామని కలెక్టర్ మాధవీలత తెలిపారు. రెండవ ర్యాండమైజేషన్ నిర్వహించే క్రమంలో జాయింట్ కలెక్టర్ ఎన్ తేజ్ భరత్ , బీజై కుమార్ కందయాత్ రాయ్ , టాన్ సింగ్ జి. మోమిన్ , డి ఆర్వో జి నరసింహులు, సిపిఓ ఎల్. అప్పలకొండ, ఎన్ ఐ సి అధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎరువుల దుకాణలలో తనిఖీలు

విశాలాంధ్ర - కాకినాడ : 1వ తేదీన రీజనల్ విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ అధికారి కెఐఎస్ఎస్ వి సుబ్బారెడ్డి, ఐపిఎస్ ఆదేశాల మేరకు విజిలెన్స్ అధికారులు, వ్యవసాయశాఖ అధికారులతో సంయుక్తముగా కాకినాడ జిల్లాలోని గొల్లప్రోలు మండలం, గ్రామములోని రెండు విత్తనాల షాపులను తనిఖీ చేశారు. ప్రవంతి ఆగ్రో ఏజెన్సీస్‌ను తనిఖీ చేయగా, డీలర్ స్టాక్ రిజిస్టర్ సక్రమముగా నిర్వహించకపోవుట చేత మండల వ్యవ సాయ అధికారి, గొల్లప్రోలు వారు సుమారు రూ. 1,49,472/-విలువ గల 82,175 కేజీల ప్రత్తి విత్తనముల అమ్మకములను నిలుపుదల చేశారు. శివ ఏజెన్సీస్‌ను తనిఖీ చేయగా, సదరు షాపులో ఎటువంటి వ్యత్యాసములు కనుగొనబడలేదు. ఈ సందర్భముగా రీజనల్ విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ అధికారి కెఎస్ఎస్ సుబ్బారెడ్డి, ఐపిఎస్ మాట్లాడుతూ రాజమహేంద్రవరం రీజనల్ విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ పరిధిలోని మూడు జిల్లాలలో ఎరువులు, విత్తనములు, పురుగుమందుల దుకాణలలో నిరం తరం తనిఖీలు కొన సాగుతాయని, ఎవ్వరైనా ఎరువులు, విత్తనములు , పురుగుమందులను గరిష్ట అమ్మకపు ధర కన్న ఎక్కువ ధరకు అమ్మకము చేసిన, అక్రమ నిల్వ లు వుంచిన, నకిలీ విత్తనములు అమ్మకములు చేసిన స్టాక్ రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించకపోయిన, సదరు దుకాణలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ తనిఖీలో అధికారులు ముత్యాలు నాయుడు, శ్రీనివాసరెడ్డి, భార్గవ మహేష్, నవీన్, జగన్నాధరెడ్డి, వలి, కిషోర్, శివ, గొల్లప్రోలు మండల వ్యవసాయ అధికారి సత్యనారాయణ పాల్గొన్నారు.

సిటీ రైల్వే జంక్షన్‌లో సౌకర్యాల నిర్లక్ష్యం తగదు..! : పౌర సంక్షేమ సంఘం

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ సిటీ రైల్వే జంక్షన్‌లోని స్టేషన్ అభివృద్ధి పనులు రైలు ప్రయా ణీకులకు ఇబ్బంది లేకుండా చేపట్టా లని పౌర సంక్షేమ సంఘం కోరింది. ప్లాట్ ఫారం మీద రైలు చెంతకు అసౌకర్యాలు లేకుండా ప్రయాణీకులు తమ లగేజీతో చేరే విధంగా పనులు పూర్తయ్యే వరకూ నిరంతర సౌకర్యం కల్పించాల్సిన అవసరం వుందన్నారు. ప్రయాణీకుల అవస్థలు గుర్తించకుండా ఇష్టా రాజ్యంగా జరుగుతున్న తీరు తగదన్నారు. రైళ్లు వచ్చే సమయంలో ప్లాట్ ఫారం మీదకు వృద్ధులు, దివ్యాంగులు, మహిళలు తీవ్ర అవస్తలు చెందుతున్నారన్నారు. స్టేషన్‌లో బిచ్చగాళ్ల బెడద, వీధి కుక్కల అవస్థ ఎక్కువయ్యిందన్నారు. రైలు వచ్చే వరకు వేచి వుండేందుకు టెంపరరీ బెంచీలు లేకపోవడం వలన ఇబ్బందులు పడుతున్నారన్నారు. స్టేషన్ అభివృద్ధి పనులు చేపట్టడంతో బాటుగా ప్రయాణీకుల సౌకర్యాలకు ఇబ్బంది లేకుండా వెసులుబాటు కల్పించాలన్నారు. స్టేషన్ బయట ఎటువంటి పార్కింగ్ షెల్టర్లు లేకుండా మోటార్ వాహనాల పార్కింగ్ ఫీజు వసూలు చేయడం తగదన్నారు. రైల్వే స్టేషన్‌లో అందరికీ కనిపించే విధంగా ప్రయాణీకుల పిర్యాదు బాక్స్ ఏర్పాటు చేయాలని కోరారు. అభివృద్ధి పనులకు ప్రయాణీకులు సహకరిస్తారని అసౌకర్యాలు లేకుండా చేయించాల్సిన బాధ్యత వుందన్నారు.

డీసీహెచ్‌ఎస్‌గా పద్మశ్రీ

విశాలాంధ్ర - రాజమహేం ద్రవరం : హాస్పిటల్ సర్వీసెస్ జిల్లా కో-ఆర్డినేటర్ డా.ఎన్‌పి పద్మశ్రీ జిల్లా కలెక్టర్ డా కె మాధ వీలత శనివారం ఉదయం కలెక్టర్ ఛాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ, హాస్పిటల్ సర్వీసెస్ జిల్లా కో-ఆర్డినేటర్ దా ఎమ్. సనత్ కుమారి చక్కటి పనితీరు కనపర్చిందనీ, అదే విధంగా మరింత మెరుగ్గా బాధ్యతలను నిర్వర్తించి ప్రజలకి వైద్యసేవలు అందించే క్రమంలో ప్రతి ఒక్కరినీ సమన్వయం చేసుకోవడం ద్వారా తమదైన ముద్ర వేయాలని తెలియచేశారు. ఈ సందర్భంగా పద్మశ్రీ వివరాలు తెలియచేస్తూ, డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా నుంచి డీసిహెచ్ఎస్ గా బదలీపై వచ్చా రని, అంతకుముందు రామచంద్రపురం ఏరియా ఆసుపత్రిలో పని చేసి నట్లు తెలిపారు. కొవ్వూరు కేంద్రంగా ఉన్న డిసిహెచ్ఎస్ కార్యాలయం ద్వారా ఏరియా ఆసుపత్రిలో విధులను నిర్వర్తించడం జరుగుతుందనీ తెలిపారు.

విశాలాంధ్ర గోదావరి జిల్లా

కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

ముఖ్యమంత్రి జగన్‌కు గీత ఘన స్వాగతం

విశాలాంధ్ర - అమలాపురం : విదేశీ పర్యటన ముగించుకుని, రాష్ట్రానికి విచ్చేసిన ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డికి అమలాపురం పట్టణానికి చెందిన, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి, దేవరపల్లి గీత ఘనస్వాగతం పలికారు. విదేశీ పర్య టన అనంతరం గన్నవరం విమానాశ్రయంలో దిగిన జగన్‌కి ఘనస్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ఘనమైన మెజారిటీతో మళ్ళీ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయాలని గీత దీవించారు.

మధ్యాహ్న భోజన నిర్వాహకులకు శిక్షణా తరగతులు

విశాలాంధ్ర - ఆలమూరు : ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం నిర్వహించే నిర్వాహకులు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని మండల విద్యాశాఖ అధికారి పివి సుబ్బరాజు అన్నారు. ఆయన అధ్యక్షతన శనివారం ఆలమూరు మండలంలోని చెముడులంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మధ్యాహ్న భోజన పథకం నిర్వహణలకు మండల స్థాయిలో ఒకరోజు శిక్షణ తరగ తులను నిర్వహించారు. ఈ సమావేశానికి మధ్యాహ్నం భోజన పథకం జిల్లా డైరెక్టర్ ఎన్ సురేష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు మెనూ ప్రకారం నాణ్యతతో కూడిన పరిశుభ్రమైన, రుచికరమైన భోజనం ఏర్పాటు చేసి విద్యార్థులకు అందించాలన్నారు. పాఠశాలలో విద్యార్థులు నూరు శాతం భోజనం తీసుకునేలాగా శ్రద్ధ వహించాలన్నారు. వంటలో తగిన మోతాదులో పోషక విలువలు కలిగిన పదార్థాలు వినియోగించి విద్యార్థులకు సంతులిత ఆహారాన్ని తయారు చేయాలని కోరారు. అనంతరం అగ్నిమాపక అధికారి బి సుబ్రహ్మణ్యం పాల్గొని పాంశాలలో వంటలు తయారు చేస్తున్నప్పుడు గ్యాస్ వాడకంలో అగ్ని ప్రమాదాలు సంభవిస్తే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు. వైద్య సిబ్బంది పాల్గొని ఆహార పదార్థాలు తయారీ విధానం, వాటిని వడ్డించే విషయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ సిబ్బంది, పలువురు ఉపాధ్యాయులు, ఏఎన్ఎం, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

విశాలాంధ్ర - గండేపల్లి : కాకినాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం సూరంపాలెం గ్రామానికి చెందిన వన్నెం దుర్గ బాబు అనే వ్యక్తి మృతి చెందాడు. గండేపల్లి పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం గండేపల్లి మండలం సూరంపాలెం గ్రామానికి చెందిన వన్నెం దుర్గ బాబు(43) 26వ తేదీ ఆదివారం రాత్రి మద్యం సేవించి ఇంటి మేడపై నుంచి అదుపుతప్పి ప్రహరీ గోడ పై పడడంతో తలకు, నడుముకు బలమైన గాయాలవ్వడంతో, కుటుంబ సభ్యులు హుటాహుటిన పెద్దాపురం ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో అక్కడ నుంచి కాకినాడ జిజిహెచ్‌కు తరలించగా చికిత్స పొందుతూ 31వ తేదీ శుక్రవారం రాత్రి మృతి చెందినట్లు ఏఎస్ఐ చంద్రశేఖర్ తెలిపారు. ఈయనకు సంతానం ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గండేపల్లి హెడ్ కానిస్టేబుల్ బిఎన్ రాజు తెలిపారు.

పవర్ గ్రిడ్ ఆధ్వర్యంలో స్వచ్ఛత పక్వాడ

విశాలాంధ్ర - సామర్లకోట : పవర్ గ్రిడ్ ఆధ్వర్యంలో స్వచ్ఛత పక్వాడా కార్యక్రమాన్ని కొన్ని రోజులుగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సామర్లకోట ఏరియా ఆసుపత్రి, డాక్టర్ వైయస్సార్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలు, చెత్తాచెదారం, వివిధ రకాల వ్యర్థాలను స్వచ్ఛత పక్వాడాలో భాగంగా పవర్ గ్రిడ్ సిబ్బంది తొలగించారు. మొత్తం పది ట్రాక్టర్ల వ్యర్థాలను శుభ్రం చేసి బయటకు తర లించడం విశేషం. పిచ్చి మొక్కలతోనూ, వ్యర్థాలతో నిండిన ఆవరణను ఆహ్లాదంగా మార్చడం పట్ల డాక్టర్లు, ఆరోగ్య సిబ్బంది, రోగులు తదితరులు అభినందించారు. వీటివల్ల పాముల భయం ఉండేదని ఇప్పుడు ఎంతో ప్రశాంతంగా ఉందని సిబ్బంది ఆనందం వ్యక్తం చేశారు. స్వచ్ఛత పక్వాడా కార్యక్రమాన్ని పవర్ గ్రిడ్ సిబ్బంది నిజమైన స్ఫూర్తితో నిర్వహించడం ఎంతో అభినందనీయమని మున్సిపల్ కమిషనర్ రామారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పవర్ గ్రిడ్ డిజిఎం సత్యవర్ధన్, మేనేజర్ కోటేశ్వరరావు, జేఈ మూర్తి, సిబ్బంది, సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆలయాలను దర్శించుకున్న నరసింహం

విశాలాంధ్ర - జగ్గంపేట, కిర్లంపూడి : మండలంలోని పలు ఆలయాలను వైసిపి జగ్గం పేట నియోజకవర్గ అభ్యర్థి, మాజీ మంత్రి తోట నరసింహం దర్శించుకున్నారు. హనుమజ్జయం తిని పురస్కరించుకుని కిర్లంపూడిలోని ఆంజ నేయస్వామికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఆలాగే మండలంలోని బురుగుపూడి గ్రామంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి ఆలయం ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమంలో నరసింహం పాల్గొన్నారు. ఆయన వెంట వైసీపీనాయకులు బాబ్జి, దోమాల గంగాధర్, పాటంసెట్టి కృష్ణమూర్తి పాల్గొన్నారు.

జన విజ్ఞాన వేదిక, వేసవి వినోదంతో మానసిక ఒత్తిడి దూరం

విశాలాంధ్ర - తాళ్లరేవు : తాళ్లరేవు మండలం నేలపల్లి హై స్కూల్‌లో జన విజ్ఞానవేదిక యానాం కమిటీ ఆధ్వర్యంలో నీలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలల వేసవి వినోద కేంద్రం ప్రధానోపాధ్యాయుడు డా కె రాధాక్రిష్ణ అధ్యక్షతన ఆరంభమయింది. యానాం కమిటీ ఉపాధ్యక్షుడు డి త్రిమూర్తులు మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక విద్యార్థుల్లో పరీక్షల వల్ల వచ్చే మానసిక వత్తిడిని దూరంచేసి సెలవుల్లో వేసవి వినోద కేంద్రాల ద్వారా విజ్ఞానంతో కూడిన వినోదం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమం ఈ రోజునుండి 5వ తేదీ వరకు ప్రతిరోజూ ఉ. 8-11 గం. వరకు నిర్వహించబడును. మేజిక్, ఓరుగామి, చిత్రలేఖనం, కర్రసాము మొదలగు అంశాల ద్వారా వినోదాన్ని అందించబడును అన్నారు. మరో ఉపాధ్యాయుడు, యుటీఎఫ్ నేత ఇళ్ల సాయి బాబు మాట్లాడుతూ వేసవి వినోదం జెవివి అందించే పిల్లల బహుమతి అన్నారు. యానాం కమిటీ ఉపాధ్యక్షుడుగా ఉన్న త్రిమూర్తులు మాస్టారు తన స్వగ్రామంలో వేసవి వినోద కేంద్రం నిర్వహించడం అభినందనీయం అన్నారు. అనంతరం స్థానిక పాఠ శాల క్రాఫ్ట్ టీచర్ చిట్టూరి మంగతాయారు పేపర్‌తో కళాకృతులు చేసే ఓరుగామి కళను విద్యార్థులకు నేర్పింది. ఈ కార్యక్రమం నిర్వహణలో జెవివి మహిళా నాయకురాలు కాశి కరుణ పూర్తి సహకారాన్ని అందించారు.

ఐస్ వ్యాన్ బోల్తా

విశాలాంధ్ర - ముమ్మిడివరం : నగర పంచాయతీ పరిధిలోని కాశి వారి తూము సమీ పంలో 216వ జాతీయ రహదారిపై ఐస్ లోడుతో వెళ్తున్న వ్యాన్ బోల్తా పడింది. ఐస్ బాక్సులు రోడ్డు పై చెల్లచెదురుగా పడడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ట్యాంకు పగిలి ఆయిల్ రోడ్డు పైకి రావడంతో స్థానికులు ఆందోళన చెందారు. సంఘటన స్థలా నికి చేరుకున్న పోలీసులు స్థానికుల సహాయంతో ఐస్‌బాక్సులు తొలగించారు.

ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - తాళ్ళరేవు, యానాం : ఆంజనేయస్వామి జన్మదిన వేడుకలు సందర్భంగా తాళ్లరేవు, యానాం పరిసర ప్రాంతాలలో వేంచేసి యున్న ఆంజనేయ స్వామి ఆలయాల వద్ద ఉదయం నుండి ప్రత్యేక పూజలు ఆచరించి అనంతరం మహా అన్న సమారాధన కార్యక్రమాలను శనివారం నిర్వహించారు. తాళ్లరేవు మండలం జార్జి పేట మరియు నీలపల్లి గ్రామాలలో హనుమత్ జన్మదిన కార్యక్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్న వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తుల సహాయ సహకారాలతో ఈ కార్యక్రమం నిర్వహించారు. స్వామివారి ప్రసాదం స్వీకరించేందుకు వేలాదిగా భక్తులు తరలివచ్చారు. అదేవిధంగా యానాం నియోజకవర్గంలో హనుమత్ జన్మదిన వేడుక సందర్భంగా ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో యానాం శివాలయంలో వేంచేసియున్న ఆంజనేయ స్వామి ఆలయం వద్ద నుండి ఆర్ఎస్ఎస్ మరియు భక్తజన సమూహంతో యానాం పురవీధులలో ఊరేగింపుగా బయలుదేరి గోపాల్ నగర్ హైవే రోడ్డు వద్ద వేంచేసియున్న హనుమంతుని భారీ విగ్రహం వద్దకు చేరుకొని అక్కడ పూజా కార్యక్రమాల అనంతరం వేలాదిమందికి అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. పరిసర ప్రాంతాల నుండి వేలాదిగా భక్తులు తరలివచ్చి స్వామివారి ప్రసాదం స్వీకరించి, స్వామి వారి కృపకు పాత్రులైనారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ తుపాకుల ప్రసాదరావు, మొలగజ్జల ఆనందరావు, ఎంపీ వి రామారావు, అరుణ్, రాజు, కోలా సుబ్రహ్మణ్యం, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

జగ్గంపేట : హనుమజ్జయంతిని పురస్కరించుకుని శనివారం ఆంజనేయ స్వామి ఆలయాల్లో తెల్లవారుజామున నుండి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గ కేంద్రమైన జగ్గంపేట పోలీసు స్టేషన్ ఎదురుగా ఉన్న ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడంతో అధిక సంఖ్యలో భక్తులు దర్శిం చుకున్నారు. శ్రీ రావులమ్మతల్లి తోపుడు బండ్ల వర్తక సంఘం ఆధ్వర్యంలో ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఉన్న పంచముఖ అంజనేయస్వామికి పంచామృత

అభిషేకాలతో పాటు, వివిధ రకాల పండ్లతో అభిషేకం చేశారు. అయా ఆలయాలను అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఆలాగే మండలంలోని పలు అంజనేయస్వామి ఆలయాలను భక్తులు దర్శించుకుని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఆలమూరు : వైశాఖ బహుళ దశమి సందర్భంగా శనివారం ఆలమూరు మండలంలోని హనుమాన్ ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. వైశాఖ బహుళ దశమిని హనుమాన్ జన్మోత్సవంగా భక్తులు ఆచరిస్తారు. ఆలమూరు, పెదపల్ల, చింత లూరు, మోదుకూరు, జొన్నాడ తదితర గ్రామాల్లో ఆంజ నేయస్వామికి తమలపాకు పూజలు, వడమాల ధారణ వంటి కార్యక్రమాలతో అభిషేకాలు, అర్చనలు కోలాహలంగా నిర్వహిం చారు. భక్తులు అధిక సంఖ్యలో పూజల్లో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

దేవరపల్లి : రజకుల కులదైవం ఆరాధ్య దైవం అయిన శ్రీశ్రీశ్రీ విదమ్మ తల్లి ఊరేగింపు దేవరపల్లిలో శనివారం ఉదయం నుండి సాయం త్రం వరకు కొనసాగింది రజకుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే ఊరేగింపులో ఉదయం నుండి వివిధ వేషాలు డప్పు వాయిద్యాలు మేళతాళాలతో ఊరేగింపు నిర్వహించారు ఇదేవి ధంగా గరగ నృత్యాలు బుట్ట బొమ్మలతో ఊరేగిం పులో రజక పెద్దలు యువకులు మహిళలు పాల్గొన్నారు రజకులు తమకుల దైవము అయిన శ్రీశ్రీశ్రీ విధమ కు బ ల ల పండుగ పేరుతో ప్రతి సంవత్సరం ఈ ఉత్సవాలు నిర్వహిస్తూ ఉంటు న్నారు. ఈ ఉత్సవాల సందర్భంగా రజక కుల పెద్దలు యువకులు మహిళలు సంయుక్తంగా పం డుగ జరుపుకుంటారు. కన్నుల పండుగగా మే 29 నుండి జూన్ 2వ తేదీ వరకు ఉత్సవాలు నిర్వహిస్తున్నారు జూన్ ఒకటో తేదీన ఊరేగింపు 2వ తేదీన ముగింపు సందర్భంగా ఆలయం వద్ద రజక సంఘ పెద్దలు అన్న సమారాధన నిర్వహించు కొంటార రజక సంఘం సభ్యులు సుబ్బారావు లింగాల భద్రయ్య కాల్దారి శివయ్య కుంజర్ల శ్రీను నేతనూరు సుబ్బారావు కొంజర్ల నాగేశ్వరరావు మరియు కమిటీ సభ్యులు మహిళా భక్తులు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

కొత్తపేట : గ్రామ గ్రామాన హనుమద్ జయంతి ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని పలివెల గ్రామంలో విన్నకోట మారుతి బంగారం ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం భారీ అన్నసమారాధన నిర్వహించారు. వందమంది పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మార్గన గంగాధర్ రావు, దేవదాయ శాఖ రిటైర్డ్ ఈవో కొండేపూడి లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

- గండేపల్లి : హనుమాన్ జన్మది నోత్సవం సందర్భంగా శనివారం మండ లంలోని అన్ని గ్రామాల్లో ఆంజనేయస్వామి ఆలయాల వద్ద జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. గండేపల్లిలో మంచినీటి చెరువుగట్టుపై వేంచేసిన శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం వద్ద కమిటీ సభ్యులు సహ కారంతో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, సింధూరంతో కుంకుమార్చన జరిపారు. అందులో భాగంగా మల్లేపల్లి గ్రామంలో జాతీ య రహదారి పక్కన వెలసిన అభయ ఆంజనేయ స్వామి ఆలయం వద్ద హనుమాన్ జన్మ దినోత్సవ వేడుకలు ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో భక్తులు సహకారంతో ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుండి ఆలయ ప్రాంగణంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని రథం పై గ్రామమంతటా భాజా భజంత్రీలు, కోలాట నృత్యాలు, రాముడు సీత లవకుశల వేషధారణలతో జై శ్రీరామ్ జై జై శ్రీరామ్ జై హనుమాన్ అని నినాదాలు చేస్తూ గ్రామమంతటా ఊరేగింపుగా స్వామి వారిని తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమానికి మల్లేపల్లి గ్రామం నుంచే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు హాజరై స్వామి వారి రథోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన భారీ అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొని అన్న ప్రసాదాలు స్వీకరించారు.

ముమ్మిడివరం : మండల పరిధిలోని సిహెచ్ గున్నేపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ సీతా సమేత కళ్యాణ రామస్వామి వారి ఆలయ ప్రాంగణంలో శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి జయంతి వేడుకలను రాష్ట్రీయ హిందూ సేన రాష్ట్ర అధ్యక్షులు గొలకోటి వెంకటరెడ్డి మంగతాయారు దంపతులచే అత్యంత వైభవంగా నిర్వహించారు. ముందుగా గణపతి పూజ సంకల్పం స్వామివారికి పంచామృత అభిషేకములు పత్రి పూజ సింధూర పూజ నిర్వహించి స్వామివారికి గారెలు వివిధ రకముల స్వీట్లు సమర్పించారు. అలాగే కొప్పి గుంట గ్రామంలో వేంచేసియున్న శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో కూడా అభిషేకములు నిర్వహించి భారీ అన్న సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమరసత సేవా ఫౌండేషన్ ముమ్మిడివరం సబ్ డివిజన్ ధర్మ ప్రచారక్ బొంతు కనకారావు, గోలకోటి వెంకటరెడ్డి, సలాది శ్రీరామచంద్ర మూర్తి, కొప్పిశెట్టి గణేశ్వర రావు, యనమదల మహేశ్వర రావు, వనచర్ల వెంకటేశ్వరరావు, కొప్పిశెట్టి మహాలక్ష్మి, కొప్పిశెట్టి నాగ మల్లేశ్వర రావు, పురోహితులు గాలి దేవర గంగాధర శివాజీ, గాలి దేవర వెంకటరమణ మూర్తి, గొలకోటి సాయిబాబు, గొలకోటి పరశురాము, తదితరులు స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

అల్లవరం : అల్లవరం మండ లంలో హనుమాన్ జయంతి సంద ర్భంగా కొమరగిరిపట్నం పంచారా మ క్షేత్రంలో మృత్యుంజయ హను మాన్ స్వామికి పంచామృత అభిషే కం, తమలపాకుల పూజ నిర్వహిం చారు. బెండమూర్లంక,మొగల మూరు, గోడి లంక, సామాంత కుర్రు, ఎంట్రీ కోన, డి రావులపాలెం, బోడసుకుర్రు, కోడూరుపాడులో హను మాన్ జయంతి పురస్కరించుకొని భక్తులు అధిక సంఖ్యలోదర్శించుకున్నారు. ఆలయాలలో భజనలతో పాటు అన్న సమారాధన నిర్వహించారు.

గోదావరి డెల్టాకు సాగునీరు విడుదల

- మూడు ప్రధాన పంట కాలువలకు 3వేల క్యూసెక్కుల సాగునీరు విడుదల
- సకాలంలో నాట్లు వేయడం వలన ప్రకృతి విపతు నుంచి రక్షణ
- కలెక్టరు కే.మాధవీలత

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : 2024 - ఖరీఫ్ కు పంటకు సంబంధించి ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలోని డెల్టాల భూముల ఖరీఫ్ పంటకు నేడు సాగుకు నీరు విడుదల చేయడం జరిగిందని జిల్లా కలెక్టరు డా.కే.మాధవీలత పేర్కొన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ మాధవీలత ధవళేశ్వరం బ్యారేజ్ వద్ద గోదావరి మాతకు శాస్త్రోక్తంగా పూజలు నిర్వ హించి తూర్పు, మధ్యమ, పశ్చిమ డెల్టాల మూ డు ప్రధాన పంట కాలువలకు సాగునీరు విడు దల చేశారు. ఈ కార్యక్రమంలో ధవళేశ్వరం గోదావరి డెల్టా సిస్టం చీఫ్ ఇంజనీరు ఆర్.సతీష్ కుమార్, ఇరిగేషన్ ఎస్.ఈ.జి. శ్రీనివాసులు, ఈఈ ఆర్. కాశీవిశ్వేశ్వరరావు, ఇరిగేషన్ అధికా రులు పాల్గొన్నారు. ఈసందర్భంగా మాధవీలత మాట్లాడుతూ ఖరీఫ్-2024 ఖరీఫ్ పంట సాగుకు తూర్పు, మధ్యమ, పశ్చిమ డెల్టాల మూడు ప్రధాన పంట కాలువలకు సాగునీరు విడుదలలో భాగంగా ధవనళేశ్వరం వద్ద డెల్టా కాలువలకు సాగునీటిని విడుదల చేయడం జరిగిందన్నారు. రైతులు సకాలంలో నాట్లు వేసుకోవడం వనల ప్రకృతి విపత్తులు తుఫా నులు, వరదలు వంటి ముంపు బారిన పడ కుండా పంటలు రైతు చేతికి అందేలా జూన్ 1 వ తేదీనే నేడు కాలువలకు సాగునీటిని విడుదల చేస్తున్నామన్నారు. రెండు సంవత్సరాలుగా రైతు లకు సకాలంలోనే సాగునీటిని విడుదల చేస్తున్నా మని, గోదావరి నదిలో 8 వేల క్యూసె క్కుల నీరు నిల్వ ఉందని, అదనపంగా ఉన్న 3 వేల క్యూసెక్కుల సాగునీటిని మూడు డెల్టాలకు విడుదల చేస్తున్నామన్నారు. ఖరీఫ్ పంటకు సం బంధించిన సకాలంలో సాగునీటిని విడుదల చేస్తున్నందున్న రైతులు సకాలంలో నాటులు వేసుకోవాలని విన్నవించారు. రైతులకు అవసర మైన విత్తనాలు, ఎరువులు అన్నీ అందుబాటులో వున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ధవళేశ్వరం గోదావరి డెల్టా సిస్టం చీఫ్ ఇంజనీరు ఆర్.సతీష్ కుమార్, ఇరిగేషన్ ఎస్ఈజి. శ్రీనివాసులు, ఈఈఆర్. కాశీవిశ్వేశ్వరరావు, ఇరిగేషన్ అది కారులు పాల్గొన్నారు.

ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో స్థంబించిన తాళ్లరేవు మండలం, యానం

విశాలాంధ్ర - తాళ్లరేవు, యానాం : తాళ్ళరేవు మండలం మరియు కేంద్రపాలిత యానాంలో శనివారం ఉదయం తెల్లవారు జామున 5 గంటల ప్రాంతంలో ఒక్కసారిగా విపరీతమైన ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. అదే సమయంలో బలమైన ఈదురు గాలులు, ఉరుములు మెరుపులతో ఒక్కసారిగా భయంకరమైన శబ్దాలు రావడంతో తుఫాను తలపించే విధంగా అనుకోని రీతిలో ఈదురు గాలులు వియడంతో భారీ వృక్షాలు, కరెంటు స్తంభాలు ఎక్కడికక్కడ విరిగి పడడంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఎక్కడికక్కడ చెట్లు, కరెంటు స్తంభాలు విరిగి పడటం వలన ప్రభుత్వ యంత్రాంగం తక్షణ చర్యలు చేపట్టారు. యంత్రాల సహాయంతో చెట్లను తొలగిస్తున్నారు. యానం ప్రాంతీయ పరిపాలనాధికారి మునుస్వామి పలు ప్రాంతాలలో పర్యటించి విరిగిన చెట్లను, కరెంటు స్తంభాలను క్రేన్లు సహాయంతో తొలగిస్తూ తక్షణ చర్యలు చేపట్టారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

విశాలాంధ్ర - కరప : కరప మండలం నడకుదురుగ్రామం పంట కాలువలో గుర్తు తెలియని మృతదేహం లభ్యమైందని ఎస్సై టి రామకృష్ణ తెలిపారు. చేపలవేటకు వెళ్ళి కాలువలో ప్రమాదవశాత్తు మరణించి ఉంటారని పోలీసులు తెలిపారు. అతని వయసు 60 నుండి 70 సంవత్సరాలు వుండవచ్చని, ఆచూకి తెలిసినవారు పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. ఫోన్ నెంబరు 9440796557 కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

మధ్యాహ్న భోజన పథకం పై శిక్షణ

విశాలాంధ్ర - అంబాజీపేట : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో గోరుముద్ద పథకం విజయవంతంగా అమలవుతోందని, మధ్యాహ్న భోజన పథకం ఎడిఎస్‌సురేష్ అన్నారు. అంబాజీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం నిర్వహిస్తున్న మహిళలకు ఒకరోజు శిక్షణ పూర్తి చేశారు. వంట చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి అధికారులు వివరించారు. వంట చేసేటప్పుడు పరిసరాల పరిశుభ్రత, తీసుకోవల్సిన జాగ్రత్తల గురించి ఆరోగ్యశాఖ అధికారులు వివరించారు. అగ్నిమాపకదళ అధికారులు ప్రమాదాల గురించి డెమో ఇచ్చారు. గ్యాస్ సిలిండర్ వలన అగ్ని ప్రమాదం సంభవిస్తే ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలని ప్రత్యక్షంగా చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు కే వెంకటేశ్వరరావు, మోకా ప్రకాష్, మౌనిక, సౌజన్య డాక్టర్ కే నాగ శ్రీనివాస్ ప్రధానోపాధ్యాయులు కే సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

అనిశెట్టి స్వామి కుటుంబానికి నాగబాబు పరామర్శ

విశాలాంధ్ర - కాకినాడ : జనసేన ఎన్ఆర్ఐ ముఖ్య నాయకులు అనిశెట్టి స్వామి మాతృమూర్తి అనిశెట్టి శేషారత్నం తుది శ్వాస విడిచారు. శనివారం సాయంత్రం జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కె నాగ బాబు అనిశెట్టి స్వామి కుటుం బాన్ని పరామర్శించారు. కాజు లూరు మండలం శీల గ్రామంలో అనిశెట్టి స్వామి, ఆయన తండ్రి అనిశెట్టి రాములును ఓదార్చారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టీ కోసం అనిశెట్టి స్వామి చాలా కష్ట పడ్డారని, ఆయన తల్లిని కోల్పోవడం చాలా బాధాకరమని నాగబాబు అన్నారు. అనిశెట్టి స్వామి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. జనసేన పార్టీ జాతీయ అధికార ప్రతినిధి వేములపాటి అజయ కుమార్, పార్టీ నేతలు పంచకర్ల సందీప్, చిక్కాల దొరబాబు, సుబ్రహ్మణ్యేశ్వర రావు, సురవరపు సురేష్, దేవరపల్లి చిన్నబాబు, మర్నేడి రంగబాబు, పిల్లా శ్రీధర్, మధు వీరేష్, తెలగంశెట్టి వెంకటేశ్వర్లు, జ్యోతుల శ్రీనివాస్ తదితరులు ఆ కుటుంబాన్ని పరామర్శించారు.

కౌంటింగ్ ప్రక్రియ నిబందనలపై అవగాహన

విశాలాంధ్ర - ఏలూరు : దెందులూరు అసెంబ్లీ నియోజక వర్గానికి పోటీ చేసిన అభ్యర్థులకు, వారి చీఫ్ ఏజెంట్ లకు శనివారం దెందులూరు ఆర్ వో,జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి సమావేశం నిర్వహించారు. పోలింగ్ ఏజెంట్ల నియామకము, కౌంటింగ్ ప్రక్రియ యొక్క నియమ నిబంధనలు మరియు కౌంటింగ్ హాలులో పాటించవలసిన నియమముల గురించి తెలియజేశారు. 64, దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గము కౌంటింగ్ కేంద్రము, సర్ సి.ఆర్. ఆర్. ఇంజనీరింగ్ కాలేజీ, వల్లూరు నందు ఏర్పాటు చేయటమైనదని, కౌంటింగ్ ఏజెంట్లు కౌంటింగ్ రోజైన జూన్ 4వ తేదీ ఉదయము 7.00 గంటల లోపు గుర్తింపు కార్డులతో హాజరు కావలాన్నారు. సెల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరములను పోలింగ్ ఏజెంట్లు కౌంటింగ్ కేంద్రమునకు తీసుకు రావటానికి అనుమతి లేద న్నారు. కౌంటింగ్ రోజు తేది 04.06.2024 న 144 %జత్రీ.జ%. సెక్షన్ అమలులో ఉన్నందున ఏ విధమైన ఊరేగింపులు, ర్యాలీ లకు అనుమతి లేదని, బాణాసంచ కాల్చుట కూడా నిషేదమన్నారు. అదేవిధముగా కౌంటింగ్ రోజున మద్యం విక్రయము నిషేదము అని తెలియజేశారు. కౌంటింగ్ కేంద్రము వద్ద కౌంటింగ్ రోజు డ్యూటీ వేసిన సిబ్బంది సిబ్బంది చేయవలసిన విధులు గురించి వివరించి పలు సూచనలు చేశారు. సిబ్బంది. అందరూ కౌంటింగ్ తేదీ ఈ నెల4న ఉదయము 6.00 గంటలకు గుర్తింపు కార్డులతో హాజరు కావాలన్నారు. సిబ్బందిని కూడా సెల్ ఫోన్ లను కౌంటింగ్ కేంద్రమునకు తీసుకొనిరావద్దని తెలియ జేసినారు. సదరు సమావేశము లకు సహాయ రిటర్నింగ్ అధికారులు , తహసిల్దార్లు,మండల పరిషత్ అభివృద్ధి అధికారులు పాల్గొన్నారు.

న్యాయవాది వెంకన్న దొర చిత్రపటం ఆవిష్కరణ

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : ప్రత్తిపాడులో మేజిస్ట్రేట్ కోర్ట్ ఏర్పాటు నుండి ప్రాక్టీస్ చేసిన న్యాయవాది స్వర్గీయ ఎనుముల వెంకన్న దొర చిత్రపటాన్ని బార్ అసోసియేషన్ హాల్లో మేజిస్ట్రేట్ కాటం బాను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాద వృత్తి కత్తి మీద సాము లాంటిదని అభివర్ణించారు. ధనార్జనే ముఖ్యం కాకుండా న్యాయం కోసం పోరాడిన న్యాయవాదులలో వెంకన్న దొర ఒకరని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు అనిసింగరాజు కుక్కుటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి బొంగుకూరి మధుబాబు, ఉపాధ్యక్షుడు రమణం వెంకట్రావు, న్యాయవాదులు చలంకూరి రామకృష్ణ, కొల్ల వీర్రాజు, పి కాశీ ప్రసాదరావు, మళ్ళ గంగాధర్, మాదాల మంజూష, బెహరా లక్ష్మీ ప్రసన్న, రాయి శ్రీనివాసరావు ఉన్నారు.

చెట్టు పడి ఆటో ధ్వంసం

విశాలాంధ్ర - యు కొత్తపల్లి : ఉప్పాడ గ్రామంలో శనివారం ఈదురు గాలులకు చెట్టుపడి ఆటో ధ్వంస మైన సంఘటన జరిగింది. సూరాడ బుజ్జి అనే ఆటో డ్రైవర్. శుక్రవారం ఆటో తిప్పి రాత్రికి ఉప్పాడలో నివాస ముంటున్న తన ఇంటి వద్ద నిలు పుదల చేశాడు. శనివారం తెల్లవారు జామున ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం రావడం. దీనికి తోడు బలమైన ఈదురుగాలులు వేయడంతో ఆటో డ్రైవర్ ఇంటి పక్కన ఉన్న మహా వృక్షం ఆటో మీద పడడంతో ఆటో పూర్తిగా ధ్వంసం అయిం దని బుజ్జి లబోదిబోమంటున్నాడు. అలాగే కురిసిన భారీ వర్షాలకు పలు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. విద్యుత్‌కు తీవ్ర అంతరా యం ఏర్పడింది. పలు హోర్డింగులు నేలకొరిగాయి.

టెన్సింగ్ నార్గే జాతీయ సాహస అవార్డుకు నామినేషన్లు స్వీకరణ

విశాలాంధ్ర-ఏలూరు: భారత యువజన సర్వీసుల మరియు క్రీడల మంత్రిత్వ శాఖ నుండి 2023 సంవత్సరానికి టెన్సింగ్ నార్గే జాతీయ సాహస అవార్డు కొరకు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు కోరుతున్నామని యువజన సర్వీసుల శాఖ. సెట్ వెల్ ముఖ్య కార్యనిర్వహణాధికారి ఎం.డి.హెచ్.మెహరాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవార్డుకు నాలుగు కేటగిరీలలో అనగా భూమిపై, నీటిపై (నావికా సంబంధమైన), వాయు విన్యాస సంబంధమైన సాహసాలలో అత్యుత్తమ విజయం సాధించినవారి నుండి దరఖాస్తులు కోరుతున్నామన్నారు. సాహస క్రీడలలో అంకిత భావంతో నైపుణ్యాన్ని ప్రదర్శించిన వ్యక్తులకు జీవితకాల సాఫల్యము కింద కూడా అవార్డును బహూకరిస్తారన్నారు. ఈ అవార్డు టెన్సింగ్ నార్గే ప్రతిమ, ధృవ పత్రము, బ్లేజర్, శారీ, రూ.15.00 లక్షల నగదు బహూకరిస్తారని, ఒకే కేటగిరికీ సంబందించి ఒకే వ్యక్తికి రెండవ పర్యాయము ఈ అవార్డు ఇవ్వరన్నారు.ఈ అవార్డు అర్జున అవార్డుకు సమానముగా ఉంటుందని, విజయము సాధించిన వారికి అర్జున అవార్డు ఇచ్చే సమయము లోనే భారతప్రభుత్వముచే బహుకరించబడుతుందన్నారు. ఈ అవార్డు కొరకు ఈనెల 16వ తేదీ లోగా http://awards.gov.in పోర్టల్ ద్వారా ఆన్ లైన్ లో ధరఖాస్తు చేసుకోవాల న్నారు.ఇతర వివరముల కొరకు సెట్ వెల్ ఏలూరు వారి నెం: 08812231866, 9490938012 లను సంప్రదించాలని మెహరాజ్ తెలియజేసారు.

జనసంద్రంగా వాడపల్లి దివ్యక్షేత్రం

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండల కేంద్రంలోని వాడపల్లి గ్రామంలోని స్వామివారి గోవింద స్వరాలతో మార్మోగిన చందన వెంకన్న క్షేత్రం కోనసీమ తిరు మల తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన శ్రీ కలి యుగ వెంకటేశ్వర స్వామి అలివేలు మంగ పద్మావతి సమేతంగా కొలువై ఉన్న వాడపల్లి క్షేత్రానికి వేలాదిగా భక్తులు తరలివస్తు న్నారు. ఏడువారాల వెంకన్న దర్శనం ఏడే డు జన్మల పుణ్యఫలం అనే నానుడితో రాష్ట్ర నలుదిక్కుల నుండి భక్తులు తరలివచ్చి ఏడు వారాల వెంకన్నను దర్శించు కున్న దివ్య ఆశీ స్సులు పొందుతున్నారు. దూర ప్రాంతాల నుండి కాలినడక నుండి వచ్చే భక్తులు శుక్రవారం సాయంత్రానికి ఆలయానికి చేరు కుని ఆలయ ప్రకార మండపంలో సేద తీరుతు న్నారు. శనివారం తెల్లవారు జామున గౌతమీ గోదావరిలో తల స్నానాలను ఆచరించి, మొక్కు బడులు చెల్లించుకునే భక్తులు తలనీలాలు స్వామి వారికి సమర్పించుకుని సంప్రదాయ వస్త్రధా రణలతో స్వామివారి ఆలయ మాడవీ ధుల్లో ఏడు ప్రతిక్షణాలు నిర్వహిస్తూ గోవిందా గోవిందా హరి గోవిందా, అనే నామస్వారాలతో ఆల యమంతా మారుమోగినది. స్వామివారి ఆలయ సన్నిధిలో ఐశ్వర్య లక్ష్మీ హెరీమం అర్చకులు ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామివారి సుప్రభాత సేవ మేలుకొలుపు సేవ, స్వామివారి పుష్పాలంకరణ అనంతరం స్వామివారి మొదటి హారతితో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఏడువా రాల నోము నోసుకొనే భక్తులు చందన వెంక టేశ్వర స్వామిని నిలువెత్తు స్వరూపాన్ని దర్శనం చేసుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించారు.

శాస్త్రీయ పద్ధతిలో ఘన వ్యర్థాల నిర్వహణ...

విశాలాంధ్ర ఏలూరు: జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇన్చార్జి కార్యదర్శి, అదనపు సీనియర్ సివిల్ జడ్జి కె.కె.వి.బులి కృష్ణ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ భవనంనందు ఘన వ్యర్థపదార్థాల నిర్వహణ అంశం పైన వివిధ అధికారులతో శనివారం అవగాహన సదస్సును నిర్వహించారు. జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ ఇన్చార్జి కార్యదర్శి, అదనపు సీనియర్ సివిల్ జడ్జి కె.కె. వి బులి కృష్ణ అతిథిలకు ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఘన వ్యర్థ పదార్థాలు, ప్లాస్టిక్, బయో మెడికల్ మొదలైన వ్యర్థాల నిర్వహణ అనగా సేకరించడం, పునరు త్పత్తి చేయడం, పూర్తి నిర్మూలన పై అందుబాటులో ఉన్న శాస్త్రీయత గురించి వివరించారు. అదనపు మున్సిపల్ కమిషనర్ చంద్రయ్య మాట్లాడుతూ నగర ప్రజలను ఎప్పటికప్పుడు అవగాహన కలిగిస్తూ అందుబాటులను వనరులను ఉపయోగించుకుంటూ వ్యర్థ పదార్థాలను సేకరించి, వాటిని పునరుత్పత్తి చేయడం జరుగుతుందని, నగర ప్రజలు కూడా సంస్థకు సహకరించవలసిందిగా కోరారు. రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఇంజనీర్ కె.వెంకటేశ్వర రావు మాట్లాడుతూ వివిధ రకాల వ్యర్థాలను సేకరించడం పునరుత్పత్తి చేయడం, శాశ్వత నిర్మూలన అంశాలపై ఉన్న శాస్త్రీయపరమైన విధివిధానాలను, వాటికి రూపొందించబడిన చట్టాలను కూలం కుషంగా తెలియజేశారు. ప్రజలు కూడా బాధ్యతాయుతముగా నడుచుకోవాలని, సంబంధిత సంస్థలకు సహకరించాలని కోరారు.డి ఎం హెచ్ ఓ డిప్యూటీ డెమో నాగరత్నం మాట్లాడుతూ వివిధ వ్యర్థాలను శాస్త్రీయ పరంగా నిర్మూలించాలని లేదా ప్రజలు తీవ్రంగా ఇబ్బందులకు గురవుతారని సూచించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ప్యానల్ అడ్వకేట్ కూనా కృష్ణారావు మాట్లాడుతూ వ్యర్థ పదార్థాలను సరైన రీతిలో ఉపయోగించుట ద్వారా ఆదాయ వనరులుగా సృష్టించవచ్చని కావున అందుబాటులో ఉన్న వనరులను గుర్తించి అభివృద్ధి చేయాలని కోరారు. తదనంతరం ఏపీ పొల్యూషన్ బోర్డు వారు జ్యూట్ బ్యాగులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమములో వివిధ హాస్పిటల్స్, పరిశ్రమల ప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, పంచాయతీ అధికారులు, వివిధ శాఖల అధికారులందరూ పాల్గొన్నారు.

స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలించిన జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర ఏలూరు క్రైమ్: ఎన్నికల అనంతరం ఈవిఎంలు భద్రపరిచిన సి ఆర్ రెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో జిల్లా ఎస్.పి. డీ. మేరీ ప్రశాంతి శనివారం స్వయంగా పరిశీలించారు.స్ట్రాంగ్ రూమ్ వద్ద కౌంటింగు జరిగే సి అర్ రెడ్డి ఇంజనీరింగ్ కాలేజీలో పటిష్టంగా కొనసాగుతోన్న భద్రతతో పాటు ఆ ప్రాంగంణం లోపల, వెలుపల ఏర్పాట్లు గురించి వాహనాల పార్కింగ్, బందోబస్తు చర్య లను గురించి అధికారులతో సమీక్షించారు. ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణాలలో తిరిగి ఇప్పటికే ఏర్పాటు చేసుకున్న పార్కింగ్ స్థలా లను పరిశీలించి మెరుగైన చర్యల కోసం అధికారులకు పలు సూచనలు చేశారు. సి.అర్.రెడ్డి కాలెజి లోకి వెళ్లొచ్చేందుకు ఎంట్రీ, ఎగ్జిట్‌దారులు మినహాయించి మిగితా మార్గాలేవీ లేకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. దీనివల్ల ఎన్నికల అధికారుల అనుమతి ఉన్నవారు మాత్రమే పోలీసుల తనిఖీల అనంతరం కౌంటింగు కేంద్రాల్లోకి వెళ్లొచ్చేలా చర్యలు తీసుకున్నారు.ఇంజనీరింగ్ కాలేజ్ చుట్టూ ఉన్న ప్రహరీగోడ లోపల, వెలుపల భద్రతను సమీక్షించారు. ప్రహరీగోడకు రెండు వైపులా రాళ్లు, కట్టెలు లేకుండా చూడాలని, పటిష్టమైన బందోబస్తు చేపట్టేలా ఆదేశాలు జారీ చేశారు.నిర్దేశించిన ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్ల ద్వారా కాకుండా ఎట్టి పరిస్థితుల్లోను ప్రహరీ గోడ దూకి ఎవరూ రాకుండా నిరంతర పహారాతో పాటు ఫెన్సింగ్ ఏర్పాటు చేసుకోవాలన్నారు.పోటీ అభ్యర్థుల వాహనాల పార్కింగ్ ను ఇంజనీరింగ్ కళాశాలలోని ఆయా కౌంటింగ్ కేంద్రాల వద్దనున్న నిర్దేశిత పార్కింగ్ స్థలాల్లో నిలుపుకునేలా, మిగితా కౌంటింగు ఏజెంట్ల వాహనాలను వారికి కేటాయించిన పార్కింగ్ స్థలాలలో ఏర్పాటు చేయమని సూచించారు.జిల్లా ఎస్.పి.తో పాటు ఎస్.పి(ఎస్.సి) సుప్రజా, అదనపు ఎస్.పి. అడ్మిన్ జి స్వరూపారాణి, ఏఆర్ అదనపు ఎస్.పి.ఎన్ఎస్ఎస్ శేఖర్,డి.ఎస్.పి. శ్రీనివాసులు,ఎస్.బి సి.ఐ మల్లేశ్వర రావు, ఆది ప్రసాద్, ఏలూరు 3 వ పట్టణ ఇన్చార్జి సి.ఐ.కె శ్రీనివాసరావు పాల్గొన్నారు.